తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
14 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 316
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## అయితే మోడీ తప్పితే ఈడీ




- పదేళ్లలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టారు
- పెట్రో, డీజిల్ ధరలు పెంచారు
- పార్టీలో చేరకుంటే కేసులతో బెదరింపులు
- ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన బిజెపి
- తొలిసారి ఘాటు విమర్శ-లకు దిగిన కెసిఆర్



**తరంగాలు-చేవెళ్ల,**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెంచడం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిదే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ -మిగతా 7 లో



## వరంగల్ లోక్‌సభలో రసవత్తర పోటీ

- రంగంలో ముగ్గురూ బిఆర్ఎస్ పాతకాపులే
- కాంగ్రెస్, బిజెపిలలో బిఆర్ఎస్ జంపింగ్‌లు
- పూర్తిగా చీలనున్న బిఆర్ఎస్ ఓట్ బ్యాంక్

**తరంగాలు-వరంగల్**

వరంగల్ లోక్‌సభకు ఎవరెవరు పోటీ చేస్తారన్న స్పష్టత వచ్చింది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. మొత్తంగా మూడు పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. అయితే పోటీ చేస్తున్న ముగ్గురూ బిఆర్ఎస్‌కు చ ఎందిన వారే కావడం గమనార్హం. కడియం కావ్య తొలుత బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఆమె పార్టీని వీడడంతో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యా ఆరూరు రమేశ్‌ను ఎంపిక చేయాలని బిఆర్ఎస్ భావించింది. ఆయన కూడా బిఆర్ఎస్‌ను వీడి బిజెపి టిక్కెట్‌తో -మిగతా 2 లో



## ఇడి కేసులపై సుప్రీంలో కేజ్రీ సవాల్

### 15న విచారించనున్న సుప్రీంకోర్టు

**తరంగాలు-న్యూఢిల్లీ,**

లిక్కర్ పాలసీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు, రిమాండ్‌ను సవాల్ చేస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వేసిన పిటిషన్‌పై ఈనెల 15న సుప్రీంకోర్టు లో విచారణ జరుగనుంది. ఈడీ అరెస్టును సమర్థిస్తూ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ సవాలు చేశారు. మనీలాండిరింగ్ కేసులో గత నెలలో కేజీవ్రాల్‌ను ఈడీ అరెస్టు చేయగా, ఏప్రిల్ 15వ తేదీ వరకూ ఆయనను ఢిల్లీ కోర్టు జ్యుడిషియల్ కస్టడీకి పంపింది. కేజీవ్రాల్ అరెస్టు చట్టనిబంధనలకు లోబడే ఉందంటూ హైకోర్టు తీర్పు చెప్పింది. తగినన్ని -మిగతా 2 లో



## సిఎం సమక్షంలో

### కాంగ్రెస్‌లోకి మెదక్ బిజెపి నేతలు

హైదరాబాద్,
అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి నాయకుల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కొందరు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు చేరగా.. శనివారం బీజేపీ నుంచి మరో ఇద్దరు లీడర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మక్తల్ బీజేపీ నేత జలంధర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. -మిగతా 2 లో

## నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

- కాంగ్రెస్ హామీలకు ధీటుగా రూపకల్పన
- సంకల్ప పత్ర్ పేరుతో రూపొందించిన రాజ్‌నాథ్
- మోడీ,అమిత్‌షాల సమక్షంలో విడుదలకు సిద్ధం

**తరంగాలు-న్యూఢిల్లీ,**

సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్ధం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, వికసిత భారత్ -మిగతా 2 లో



## ధాన్యం సేకరణలో శ్రద్ధలేని సిఎం రేవంత్

తెలంగాణలో రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం
బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో -మిగతా 2 లో



## డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్

హైదరాబాద్,
గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌కి చెన్నైలోని వేల్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. శనివారం రామ్ చరణ్ అభిమానుల సోషల్ మీడియా పేజీలలో గ్రాడ్యుయేషన్ వేడుకలో నటుడు గౌరవ డిగ్రీని అందుకున్న కొత్త ఫొటోలను షేర్ చేశారు. ఇక ఈ వేడుకకి ఆయన ముఖ్య అతిథిగా కూడా అధ్యక్షత వహించాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొత్త వీడియోలో, రామ్ చరణ్ వేదికపై -మిగతా 2 లో

## కడియంకు మందకృష్ణ సవాల్

- విలువల గురించి మాట్లాడడం కాదు..
- ముందు ఎమ్మెల్యేగా రాజీనామా చేయి

**తరంగాలు-వరంగల్,**



స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి మండిపడ్డారు. మాటిమాటికి విలువల గురించి మాట్లాడే కడియం శ్రీహరిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. శ్రీహరికి విలువలు ఉంటే, విలువలతో కూడిన రాజకీయాలు చేయదలచుకుంటే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఏ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచావో ఆ పదవికి ముందు రాజీనామా చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఆ తర్వాతనే విలువల గురించి మాట్లాడాలని కడియం శ్రీహరికి మందకృష్ణ సూచించారు. వచ్చే లోక్‌సభ -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నేడు బిజెపి మేనిఫెస్టో విడుదల

(మొదటి తరువాయి)

థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు. వాటన్నింటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందినకీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను



నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. పంచ న్యాయాలు, 25 గ్యారంటీలను అందులో ప్రకటించింది. ఇక దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7, 13, 20, 25, జూన్ 1న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు రిలీజ్ కానున్నాయి. ఈసారి 400కు పైగా సీట్లు సాధిస్తామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక ప్రతిపక్షాల ఇండియా కూటమి కూడా విజయకేతన ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. మరోవైపు దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేయనుంది.

# వరంగల్ లోక్‌సభలో రసవత్తర పోటీ

(మొదటి తరువాయి)

బరిలోకి దిగారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లా వాసి, మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుధీర్‌కుమార్‌ను కెసిఆర్ ఎంపిక చేశారు. ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరిషత్తు చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. 2001 నుంచి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీకి విధేయుడిగా, అధినేతతో కలిసి పనిచేస్తున్న సుధీర్‌కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహాలు, సూచనల మేరకు అధినేత కేసీఆర్ సుధీర్‌కుమార్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. అంతకుముందు వరంగల్ లోక్‌సభ పరిధిలోని పార్టీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి కోసం బీఆర్‌ఎస్ అన్వేషణ సాగిస్తోంది. కాంగ్రెస్, బీజేపీలక దీటుగా నిలబడే బలమైన అభ్యర్థి కావాలంటూ అధిష్ఠానం ఆశావహుల జాబితాను వడపోసింది. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తొలుత కడియం కావ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసినా.. అనూహ్యంగా ఆమె బీఆర్ఎ కు రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగటంతో గులాబీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. దీంతో వరంగల్ ఓటర్లలో గట్టి పట్టున్న నేతను బరిలో దించాలని ఆ పార్టీ సుధీర్ వైపు మొగ్గ చూపింది. ఇప్పుడు ముగ్గురూ బిఆర్ఎస్ మూలాలున్న అబ్యర్థులు కావడంతో బిఆర్ఎస్ ఓట్లు చీలుతాయన్న బెంగ ఉంది. అలాగే పార్టీని అంటిపెట్టుకుని ఉన్నవవారికి టిక్కెట్ ఇవ్వలేదని కాంగ్రెస్, బిజెపిల్లో చర్చ నడుస్తోంది. తమకు అన్యాయం చేసి ఇతర పార్టీల అభ్యర్థలను తెచ్చుకున్నారన్న విమర్శలు కూడా రెండు పార్టీల్లో ఉన్నాయి. ఈ క్రమంలో కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు ఏమాత్రం కృషి చేస్తాయన్నది చూడాలి. అలాగే ఆరూరికి కూడా బిజెపి శ్రేణులు సహకరిస్తాయా అన్న చర్చ కూడా సాగుతోంది. వరంగల్ రాజకీయాలు చూస్తే అవుననే అనిపిస్తున్నాయి. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వడాన్ని ఆ పార్టీ శ్రేణులు, ఆశావహులు ఇప్పటికీ జీర్ణించుకోలేక పోతున్నారు. కడియం శ్రీహరి తన కూతురు విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు శ్రేణులు కావ్య బరిలో ఉండడాన్ని అంగీకరించడం లేదు. కడియం శ్రీహరి ఆయన కూతురు కాంగ్రెస్ లో చేరడంతో పాటు టికెట్ కేటాయించడంపై ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో అసంతృప్తి కొనసాగుతూనే ఉంది. జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు కడియం శ్రీహరిని మనస్ఫూర్తి గా అంగీకరించడంలేదన్న విమర్శలు ఉన్నాయి. కడియం కావ్య విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టాన పెద్దలు చెబుతున్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాని, విజయం సాధిస్తేనే మనుగడ ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అలాగే బిజెపి కూడా ఇలాంటి సందేశాన్నే పంపుతోంది. ఇకపోతే కడియం కావ్య అభ్యర్థిత్వం ఖరారైన నాటి నుండి ఆశావాహులు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. వరంగల్ పార్లమెంటు టికెట్ కోసం పదుల సంఖ్యలో పోటీ పడ్డ ప్రధానంగా ఐదుగురు పేర్లు వినిపించాయి. ఎప్పుడైతే కడియం కావ్యకు టికెట్ ఖరారు కావడంతో ఆశావాహులంతా ఒక్కసారి అసంతృప్తి గురై పార్టీకి దూరంగా ఉంటున్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని రెండు రోజుల ముందు వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడం ఏమిటని ముఖ్య నేతల వద్ద ఆవేదనను వెళ్లగక్కారు. మరోవైపు కడియం శ్రీహరి తన కూతుర్ని వెంటవేసుకొని మండల, నియోజకవర్గ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో కార్యకర్తల, ద్వితీయ శ్రేణి నేతల అసంతృప్తి బయట పడుతూనే ఉంది.

# భారత రాజ్యాంగాన్ని రక్షించడమే మహనీయులకు సరైన నివాళి

-పూలే అంబేద్కర్ జన జాతర
-జిల్లా సదస్సులో వక్తలు,

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
వరంగల్ భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చింతమల రంగయ్య అన్నారు. శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేతి వృత్తుదారులు సామాజిక ప్రజాసంఘాల తో మహనీయుల జయంతి , జన జాతర జిల్లా సదస్సు కార్యక్రమం వరంగల్ రైల్వే స్టేషన్ రోడ్ బాపూజీ కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ అధ్యక్షత వహించగా చింతమల రంగయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅరూరి కుమార్ కేజీ




కేఎస్ జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి చిరు వ్యాపారస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జెల లింగమూర్తి, ఎస్ కె ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ తదితర వక్తలు పాల్గొనిత సందేశాలిచ్చారు. ఈ సందర్భంగా సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి అనేక కుట్రలు జరుగుతున్నాయని, 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టందుకు నేటి పాలకులు ప్రయత్నిస్తున్న విధానాలను తిప్పికొట్టాలన్నారు,మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్నికాపాడుకోవాలని,జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు అవుల ఉదయ్ కుమార్.పోడేటి దయాకర్. ఇమ్మడి శ్రీనివాస్,కొంగర వరుణ్,రాజేష్,సింగారపు సుమన్, ఇనుముల ఎలిషా ఐద్వాజిల్లా,ఉపాధ్యక్షురాలు,రంగరాజు విజయ,భాషాపక సంగీత, మడిపోజు అనిల్,ఎలీషా,శివ,హేమలతతదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా నర్సంపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
నర్సంపేట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ నర్సంపేట,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 14/04/2024 ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అత్యవసర సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గవర్నమెంట్ హాస్పిటల్ నర్సంపేటలో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ రక్త దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలంటే 18 - 60 సంవత్సరాల మధ్య వయసు ఉన్న స్త్రీ , పురుషులు ఎవరైనా 50 %ఖస్త్రం% కంటే ఎక్కువ బరువు కలిగి,ఆరోగ్యంగా ఉన్నవారు , ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చును. నర్సంపేట నియోజకవర్గంలోని యువతరం స్వచ్ఛందంగా కదిలి వచ్చి రక్తదానం చెసి,ప్రాణదాతలు అవ్వండి. రక్తదాతలు స్వచ్ఛంద రక్తదానం చేసి , ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటూ , స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105 , తోట రవి 8331933675, గొంగళ్ళ అశోక్ 9963023009, అలువాల తేజస్వి




7673956173, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108 , బొట్టు కమలాకర్ 9951751796 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# ఇడి కేసులపై సుప్రీంలో కేజ్రీ సవాల

(మొదటి తరువాయి)

సాక్ష్యాధారాలు ఈడీ వద్ద ఉన్నాయని తెలిపింది. అరెస్టు చేసిన సమయంపై దర్యాప్తు సంస్థను నిందించడం సరికాదని స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ రూపకల్పనలోనూ, ఇతర వ్యక్తులతో కుట్ర ఆరోపణల విషయంలోనూ కేజీవ్రాల్ ప్రమేయం ఉన్నట్టు కోర్టుకు అందజేసిన రికార్డులు స్పష్టంగా చెబుతున్నాయని జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఇచ్చిన 103 పేజీల జడ్జిమెంట్ స్పష్టం చేసింది. ఇదే కేసులో అరెస్టయిన ఆప్ నేత మనీష్ సిసోడియా గత ఏడాది ఫ్రిబవరి నుంచి జైలులో ఉన్నారు. మరో ఆప్ నేత సంజయ్ సింగ్ ఇటీవలే బెయిలుపై జైలు నుంచి విడుదలయ్యారు.

# సిఎం సమక్షంలో

## కాంగ్రెస్‌లోకి మెదక్ బిజెపి నేతలు

(మొదటి తరువాయి)

కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పులిమామిడి రాజు, మక్తల్ నుంచి జలంధర్ రెడ్డిలు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు.

# ధాన్యం సేకరణలో శ్రద్దలేని సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్‌ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు. ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వయిరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమ్జంగ÷న్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. రంజిత్ రెడ్డి చప్రాసీ ఉద్యోగానికి కూడా పనికిరాడు అని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రంజిత్ రెడ్డికి బీఆర్‌ఎస్ పార్టీ ఏం తక్కువ చేసింది. కోళ్లు, గుడ్లు అమ్ముకునే రంజిత్ రెడ్డిని తీసుకొచ్చి ఎంపీని చేశారు కేసీఆర్. ఆయన జీవితంలో చప్రాసీ కూడా కాలేదు. ఆ ఉద్యోగానికి కూడా పనికిరాడు. నువ్వే నా గురువు, నువ్వే నా ఫాదర్ అని రోజు కేసీఆర్‌కు చెప్పేవాడు. నా కన్న తండ్రి కంటే కేసీఆరే గొప్ప అని చెప్పాడు. అక్రమాస్తులను కాపాడుకునేందుకే రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. విశ్వాస ఘాతకుడు రంజిత్ రెడ్డి. ఈయన డాక్టర్ రంజిత్ రెడ్డి కాదు.. కోళ్లకు సూదులిచ్చే డాక్టర్ రంజిత్ రెడ్డి. కోళ్ల దాణా అమ్మి.. 300 ఎకరాల భూములు గుంజుకున్నాడు. చాలా మందిని మోసం చేసిండు.. ఆ జాబితా కూడా త్వరలోనే బయటపెడుతాను. చేవేళ్ల ఆయన ఊరు కాదు. కరీంనగర్‌లో పుట్టిండు.. వరంగల్‌లో బతికిండు. హైదరాబాద్‌లో కోళ్ల దుకాణం పెట్టాడు. ఆయనకున్న ఆస్తులను అఫిడవిట్‌లో పొందుపరచలేదు. కేసులు పెడుతారని భయపడి కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఇవాళ ఎలాగైతే కేసీఆర్‌ను మోసం చేసిండో.. రేపు రేవంత్‌ను కూడా అలాగే మోసం చేస్తాడు అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# డాక్టరేట్ అందుకున్న రామ్ చరణ్

(మొదటి తరువాయి)

చీఫ్ గెస్ట్ మరియు విశ్వవిద్యాలయంలోని ఇతర గౌరవ సిబ్బంది నుండి గౌరవాన్ని అందుకోవడం కనిపించింది. రామ్ చరణ్ రెడ్ గ్రాడ్యుయేషన్ గౌనులో కనిపిస్తున్నారు. ఇక వేల్స్ విశ్వవిద్యాలయం యొక్క అధికారిక ఖాతా కూడా చరణ్ తో ఒక గ్రూప్ ఫోటోను పంచుకుంది. రామ్ చరణ్ 14వ వేల్స్ విశ్వవిద్యాలయం వార్షిక కాన్వకేషన్‌లో గౌరవ డాక్టరేట్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీని అందుకున్నారు.రామ్ చరణ్ 2007లో చిరుత సినిమాతో తెరంగేట్రం చేశారు. అప్పటి నుండి, తన కెరీర్‌లో మగధీర, ఎవడు మరియు ధృవ వంటి అనేక విజయవంతమైన చిత్రాలలో నటించారు. రాజమౌళి దర్శకత్వం వహించిన ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. నాటు నాటు ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్‌ను గెలుచుకుంది. ఇక రామ్ చరణ్ పనితనానికి నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సహా సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డులను అందుకున్నారు. ఇక ఇప్పుడు డాక్టరేట్ అందుకున్నారు. వేల్స్ విశ్వవిద్యాలయం వివిధ రంగాలలో విశిష్ట వ్యక్తులను గుర్తిస్తూ గౌరవిస్తూ వస్తోంది. అందులో రామ్ చరణ్ వినోద పరిశ్రమలో చేసిన కృషికి గౌరవాన్ని అందుకుంది. ఇక రామ్ చరణ్ చంద్రయాన్, ఇస్రో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వీరముత్తువేల్‌తో కలిసి వేడుకలో పాల్గొన్నారు.

# కడియంకు మందకృష్ణ సవాల్

(మొదటి తరువాయి)

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఓటేయొద్దని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మా దిగలకు ఒక్క లోక్‌సభ సీటు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఈ నెల 16 వరకు వేచి చూస్తామని, ఆతర్వాత 'గోబ్యాక్ కాంగ్రెస్' నినాదం ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఆ పార్టీపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని, తమతో బీసీ, మైనార్టీలు కూడా కలిసి రావాలని కోరారు. వర్గీకరణకు మద్దతు ఇవ్వని కాంగ్రెస్.. మాదిగలకు ఏదో చేస్తుందన్న నమ్మకం లేదని, పార్లమెంట్‌లో తమ గళాన్ని వినిపించేందుకు ఒక్క ఎంపీకి అవకాశం ఇవ్వనప్పుడు ఆ పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు.

# ట్రాఫిక్ పోలీసులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

### -ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం ట్రాఫిక్**
నగరంలో కొద్దిరోజులుగా ఎండ తీవ్రత అధిక మవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసులకు ఉపశమనం కల్పించేందుకు వివిఎన్ఆర్ డైరీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళల్లో మజ్జిగ అందించే కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. రోజుకి 100 మజ్జిగ ప్యాకెట్లు చొప్పున నెల రోజులు పాటు ట్రాఫిక్ సిబ్బందికి అందజేసేందుకు సమాజిక దృక్పథంతో ముందుకు వచ్చిన వివిఎన్ఆర్ డైరీ చెందిన బి.లింగరాజు, కమలకర్, నరసింహారావు లను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఎస్సై రవి, సాగర్ పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీలు.బల్లాలను బహూకరించిన ఎన్ఆర్ఐ




**తరంగాలు /మహబూబాబాద్**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన బండి శంకరయ్య జ్ఞాపకార్థంవారి మనవరాలు డాక్టర్ శ్వేత (ఎన్ఆర్ఐ), బండి సౌరవ్ లు లక్ష 20వేల రూపాయల బల్లాలు, బెంచీలు పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా బండి శంకరయ్య కుమారుడు డాక్టర్ బండి విజయగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువి ఉన్నత స్థాయికి చేరి గ్రామం మరియు పాఠశాల పేర్లు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ లో కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు శాలువాలు కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో బండి జయశ్రీ, బండి విజయ్ కుమార్ ,మాజీ సర్పంచ్ బి హేమలత ,పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి, టీచర్ గోవర్ధన్, వీరస్వామి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలి: మంత్రి శ్రీధర్ బాబు



**తరంగాలు-మల్హర్ రావు**
పెద్దపల్లి ఎంపీగా యువ నాయకుడు గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు 25వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోపాటు చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకట స్వామి, గడ్డం వినోద్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. యువత అండగా నిలబడి. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. రాబోయే నెల రోజులపాటు ప్రతి కార్యకర్త కష్ట పడి పనిచేయాలని చెప్పారు. వీధి కుక్కల మాదిరిగా కొందరు మొరుగుతున్నారని.. వారిని పట్టించుకోవొద్దన్నారు. మంథనీలో అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, మా నాన్న శ్రీపాదరావు ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

### -మహనీయుల జయంతి కరపత్ర ఆవిష్కరణలో
### -మహబూబాద్ ఎమ్మెల్యే
### -డాక్టర్ భూక్య మురళి నాయక్



**తరంగాలు/మహబూబాబాద్**
బిజెపి ప్రభుత్వం విధానాలతో భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దానిని రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అన్నారు. శనివారం మండలంలోని మల్యాల గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీస్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి , జన జాతర రాష్ట్ర కరపత్రాన్ని డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన కరపత్రం ఆలోచించదగిందని అందరూ బాబా సాహెబ్ అంబేద్కర్ , మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావు ఆశయాల కోసం పనిచేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహనీయుల త్యాగాలతో మనమందరం రిజర్వేషన్ల ద్వారా వెలుగులోకి వచ్చామన్నారు. లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, కెవిపిఎస్ లాంటి సామాజిక సంఘాలు చేస్తున్న సామాజిక ఉద్యమాలకు అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు.అట్లాగే ఏప్రిల్ 14న ప్రపంచవ్యాప్తంగా జరిగే భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ... కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పులే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజేపి కుట్రలు చేస్తుందని అన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ బిజెపిలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 నాటికి 50 వేల900 లకు పెరిగాయని అన్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికారంలోఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందనిఅన్నారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్నికాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 21న మహబూబాబాద్ లో పెరమండ్ల జగన్నాథం భవనంలో మహనీయుల జన జాతర జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సామాజిక ఉద్యమాలు రాష్ట్ర నేతలు పాల్గొంటారని,జిల్లాలో ఉన్న సామాజిక ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మందుల మహేందర్, , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బెల్లి ముత్తయ్య, నాయకులు వెలుపుల శేఖర్, వెలమశెట్టి వెంకన్న, బి చిమ్లా నాయక్, భూక్య సుందర్ నాయక్, పి అంజి బాబు, పి లింగయ్య, ఎం చెన్నయ్య, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బికే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్ల చొక్కాల పంపిణి







**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
శనివారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద బికే ఫౌండేషన్ అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్ ఆధ్వర్యంలో యువజనులకు వైట్ షర్ట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. దళిత రత్న ప్రజారత్న తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు శ్రీ ఉపాసక బొమ్మల కట్టయ్య ఏప్రిల్ 2 నా జయంతి సందర్భంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఆరోజు సుమారు 100 మంది విద్యార్థులకు బట్టలు పంపిణీ చేయగా శనివారం రోజు బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు బి కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి వైట్ షర్ట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం కాంగ్రెస్ నాయకులు నాగపురి సంజయ్ బాబు మహిళా నాయకురాలు తరాల రాజమణి వార్డు పెద్దమనిషి కడారి కుమార్. పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు దళితరత్న బొమ్మల్ల కట్టయ్య ఈ ఒక్క వర్గానికి కులానికో మతానికో సంబంధించిన వ్యక్తి కాదు అన్నగారిన పేద వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల అందరికీ నాయకుడిగా వెలుగుంది నాడు అలాంటి మహానుభావుడి ఆశయాలకు అనుగుణంగా శనివారం రోజు బి కే ఫౌండేషన్ ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణం అని వచ్చిన అతిధులు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో కోశాధికారి బొమ్మల రాంప్రసాద్ ఎలుక సిద్ధార్థ భక్తుల రమేష్ బాబు గోకర రమేష్ బాబు మగ్గిడి సుధాకర్ తరాల సారయ్య ఒంటెల సురేష్ గోకారపు రమేష్. తదనంతరం సుమారు 50 మంది యువకులకు వైట్ షర్ట్స్ ప్రధానం చేయడం జరిగింది.

### ఖమ్మం మున్నేరు సిసి వాల్

# ప్రొటెక్షన్ పరిశీలించిన మంత్రి తుమ్మల

### -నిర్మాణ సంస్థ ప్రతినిధులతో భేటీ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
శనివారం మున్నేరు సీసీ వాల్ ప్రొటెక్షన్ నిర్మాణ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ, సహకార,చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు పలు సూచలు చేశారు.ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ రెండు నియోజకవర్గాల ప్రజలకు సంబంధించినదని, ఇరువైపులా ప్రజలను ఆహ్లాదపరిచే విధంగా నిర్మించాలని,వీలైతే బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని,భవిష్యత్తులో వాల్ ఎత్తు పెంచుకోవడానికి వీలుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు.అంతే కాకుండా వర్షాకాలంలో ఎంత వరద వచ్చినా మురుగు కాలువల ద్వారా పట్టణంలోకి బ్యాక్ వాటర్ రాకుండా ప్రతిష్టమైన డ్రైనేజీ సిస్టం ను ఏర్పాటు చేయాలని,ప్రాజెక్ట్ మొదలైన ప్రాంతం నుండి ప్రకాష్ నగర్ క్రింద ప్రాంతం వరకు ఎపుడూ నీళ్ళు నిలువ వుండే విధంగా ఏర్పాట్లు చేయాలని అవసరమైతే కొత్త చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రపోజల్స్ తయారు చేసి ఖమ్మం పట్టణానికి త్రాగు నీరు ఎద్దడి రాకుండా చూడాలని కోరారు.అదేవిధంగా నదిలో చెత్త పడేయకుండా రెయిలింగ్ ఏర్పాటు చేయాలని, వైకుంఠ ధామం దగ్గర స్నానాలు చేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,అవసరమైన చోట మెట్లు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.ప్రాజెక్ట్ కి సంబంధించిన భూసేకరణ విషయంలో ఏదైనా సమస్య తలెత్తితే నా దృష్టికి తీసుకువస్తే కలక్టర్ తో మాట్లాడి సమస్య పర్కారానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో
# మాదిగ సంక్షేమ భవనాలు నిర్మించాలి

**-దళితరత్న కోంద్ర ఎల్లయ్య మాదిగ**


తరంగాలు / మహబూబాబాద్
ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మిడతపల్లి క్రాంతి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోంద్ర ఎల్లయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ. మాదిగల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో ఉన్న 33 జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ స్థలం కేటాయించి వాటికి నిధులు ఇప్పించి మాదిగ సంక్షేమ కమ్యూనిటీ భవనాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న 18 మండలాల్లో అత్యంత నిరుపేద మాదిగలు ఉన్నారని వారి ఇళ్లలో జరిగే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే ఫంక్షన్ హాళ్ళకు డబ్బులు కట్టుకునే ఆర్థిక స్థోమత లేక ఇరుకు ఇళ్లలో నివసిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాదిగల అభివృద్ధి కొరకు సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా నిధులు కేటాయించి భవనాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మొదటినుండి రాజకీయంగా ఆయన ఎదుగుదలకు దళితులు అండగా ఉన్నారని స్వయంగా వారే పలు సభల్లో



చెప్పినారని ఆ కృతజ్ఞతతో మాదిగ జాతి అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని ఏప్రియల్ 14 న డా.బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గారు దళితుల అభివృద్ధికి ఒక మంచి సంక్షేమ పథకాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. తెలంగాణలో 19% శాతం జనాభా ఉన్న దళితులు మొదటినుండి కాంగ్రెస్ పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసారని అందుకే వారి అభివృద్ధికి బాటలు వేసే భాగంగా ప్రతి జిల్లా కేంద్రాలలో మాదిగ సంక్షేమ భవనాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారి నాయకత్వంలో మాదిగలు ఒకే తాటిపై నడిచి మాదిగ జాతి అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిచ్ .రాధ, కుక్కల సుధా,దర్మారపు ఎలెందర్,సందీప్, గుంజె బాబు, సాంబయ్య, ప్రవీణ్, ప్రశాంత్, సుగుణ, రజిత, సమ్మక్క, అరుణ, ఎల్లమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం

**-ప్రేమతో ఆహ్వానించిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా
వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైరా నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. నేడు ఉదయం 10:30 గంటలకు ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ,రాష్ట్ర రెవిన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరు కానున్నారు. ఈ సమావేశమునకు వైరా నియోజకవర్గంలో యున్న కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరు కాగలరనీ ప్రేమతో ఆహరిస్తూ ఉన్నాం. వైరా మండల కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి ఇతర నేతలు పాల్గొంటారు.

## మరిపెడ పిహెచ్ సీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా డిఎంహెచ్ఓ



తరంగాలు /మరిపెడ
మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రుల్లో ఉన్న రికార్డులు,ల్యాబ్ మరియు ఫార్మసీలను పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్స్ తో మాట్లాడారు. అదే విధంగా వేసవి కాలంలో వడదెబ్బ తగిలి వచ్చిన పేషెంట్స్ తక్షణమే స్పందించి వైద్యం అందించాలన్నారు. డాక్టర్. అంబరీష రవి శాంతరాణి, సూపర్వైజర్స్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఐదేళ్లు అండగా ఉంటా

**-ఎక్కడివారు అక్కడ పని చేయాలి**
**-కల్లూరులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో నామ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా
కల్లూరు : అధైర్యపడొద్దు,నన్ను గెలిపించండి ఐదేళ్లు మీకు అండగా ఉంటానమి బీఆర్ ఎస్ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. కల్లూరు లో బొప్పెన రామారావు ఇంటి వద్ద జరిగిన పార్టీ కల్లూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ వాణి వినిపించే సత్తా బీఆర్ ఎస్ ఎంపీ లకు మాత్రమే ఉందని అన్నారు. ఈ ఎన్నికల్లో చేసిన పొరపాటును సరిదిద్దుకొని, తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు.ప్రతి కార్యకర్త ఎక్కడివారు అక్కడ పని చేసి, ప్రజల్ని చైతన్య పర్చాలన్నారు.పోలింగ్ స్టేషన్ యూనిట్ గా తీసుకొని, పని చేసి, నామను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కసితో ఉన్న ప్రజలకు మరింత చేరువై, నామ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, చలపతిరావు, లక్ష్మణ్ రావు,చావా వెంకటేశ్వరరావు,మల్లేశ్వరరావు, వెంకటరెడ్డి,మేకల కృష్ణ, రామకృష్ణ,తదితరులు తో పాటు 31 గ్రామాల నుంచి పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## పాలేరుకు ఇద్దరు పీఏలు,కొత్త చరవాణి

**-రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం**
**-పాలేరు నా సొంతిల్లు కంటికి రెప్పలా కాపాడుకుంటా**
**-వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో**
**-సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు**
**-అందుకోసమే ప్రత్యేక చరవాణి ఏర్పాటు**
**-పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : కూసుమంచి
పాలేరు నా సొంతిల్లని, కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉందనీ, ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాననీ, మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తానని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుందన్నారు. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానీ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు



కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు.పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా, మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోననీ పొంగులేటి హామీ ఇచ్చారు.

## ఖమ్మం ,హైద్రాబాద్ ,కరీంనగర్
# ఎంపీ సీట్లపై నేడే కాంగ్రెస్ కీలక నిర్ణయం!

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం ,హైద్రాబాద్ ,కరీంనగర్ ఎంపీ సీట్లపై నేడే కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకోబోతుంది. ఖమ్మం నుంచి రోజుకోపేరుతో చక్కర్లు కొడుతున్న వార్తలు హైద్రాబాద్, కరీంనగర్ పై ఒక నిర్ణయానికి పార్టీ వచ్చినట్లు సమాచారం,ఖమ్మం కిరికిరి పై చర్చించేందుకు హైద్రాబాద్ వస్తున్న కేసి వేణుగోపాల్ ముగ్గురు మంత్రుల అభిప్రాయాలను ఇప్పటికే తెలుసుకున్న అధిష్టానం నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదలకు మరో నాలుగురోజులు టైం ఉంది అయినా తెలంగాణ రాష్ట్రంలోని మూడు నియోజకవర్గాల్లో ఇంకా అభ్యర్థుల ఎంపిక పూర్తికాలేదు, ప్రత్యేకంగా కాంగ్రెస్ ఖాతాలో పడే కొద్ది సీట్లలో ఖమ్మం లోకసభ ఒకటి దీంతో ఇక్కడ అభ్యర్థి ఎంపిక క్లిష్టంగా మారింది మొదట మంత్రుల కుటుంబసభ్యులు పేర్లు వచ్చాయి అయితే అధిష్టానం వారికి నో చెప్పడంతో మరికొందరి పేర్లు పరిశీలనలోకి వచ్చాయి అందులో వడపోత కార్యక్రమం చేపట్టారు తాజా సమాచారం ప్రకారం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు ,వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి , వియ్యంకుడు రఘుమారెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ,జట్టి కుసుమ కుమార్ ,మల్లు నందిని ,తుమ్మల యుగంధర్ పేర్లు వచ్చిన వాటిని పక్కన పెట్టారని విశ్వసనీయ సమాచారం అయితే ఇక్కడొక ట్విస్ట్ ఉంది.మంత్రుల కుటుంబసభ్యులకు టికెట్స్ ఇవ్వడంలేదని అధిష్టానం స్పష్టం చేసినప్పటికీ పార్టీలో చేరేటప్పుడు తనకు ఇచ్చిన హామీ మేరకు టికెట్ ఇవ్వాలని మంత్రి పొంగులేటి కోరుతున్నారు.ఈవిషయంలో అధిష్టానం వద్ద తన అభిప్రాయాన్ని ఆయన కుండబద్దలు కొట్టారని సమాచారం,అధిష్టానం స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఆయన అసంతృప్తికి గురైనట్లు తెలుస్తుంది,అన్నమాటలు కట్టు బడకపోతే ఎలా,మీరే ఆలోచించుకోండని తన నిరసన గళాన్ని వినిపించారని వినికిడి దీంతో అధిష్టానం తర్జన భర్జనలు పడుతున్నట్లు సమాచారం .ఇప్పటికే జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల అభిప్రాయాలు అధిష్టానం తెలుసుకుంది, హైద్రాబాద్ కు కేసి వేణుగోపాల్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ రాజకీయ సలహాదారు కేసి వేణుగోపాల్ ఆదివారం హైద్రాబాద్ కు వస్తున్నట్లు సమాచారం,రాష్ట్రంలో ఎంపిక చేయాల్సిన మూడు లోకసభ సీట్లు అభ్యర్థులను ఫైనల్ చేయడం కోసం ఆయన వస్తున్నారని తెలుస్తుంది,ఇక్కడ ముఖ్యనేతలతో మాట్లాడి ఖమ్మం , హైద్రాబాద్ , కరీంనగర్ సీట్ల లో అభ్యర్థులను నిర్ణయించి అధిష్టానానికి పంపిస్తారని ఢిల్లీ నుంచి పేర్లు వెల్లడిస్తారని తెలుస్తుంది, హైద్రాబాద్ , కరీంనగర్ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చిన అధిష్టానం ఖమ్మం విషయాన్నీ కూడా ఫైనల్ చేయనున్నది, ఇంతకూ ఖమ్మానికి ఎవరు అయితే ఇంతకూ ఖమ్మం లోకసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు పోటీచేస్తారు? కాంగ్రెస్ అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుందనే ఆసక్తి నెలకొన్నది.ఎవరిని చేసిన స్థానిక నేతలకే ప్రాధాన్యత ఇవ్వాలనే డిమాండ్ ఇటు పార్టీ శ్రేణుల నుంచి అటు ప్రజల నుంచి వస్తుంది.అందువల్ల ఖమ్మం కు చెందిన రాయల నాగేశ్వరరావు , పోట్ల నాగేశ్వరరావు , వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి లలో ఎవరికో ఒకరికి వచ్చే అవకాశం ఉందని బోగట్టా,ఇందుకోసం మరో ఒకటి రెండు రోజులు ఆగాల్సిందే అంటున్నారు కాంగ్రెస్ పెద్దలు,చూద్దాం ఏమి జరుగుతుందో వేచిచూడాల్సిందే.

# సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ చేయాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా వైరా:-**
సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ కు రాష్ట్ర మంత్రులు మార్చి 13 వైరా రిజర్వాయర్ వద్ద శంకుస్థాపన చేశారు అని ఇప్పుడు అలా కాకుండా జూలూరుపాడు మండలం వినోబా నగర్ నుంచి ఏన్కూరు మండలం హిమామనగర్ పైనుంచి ఏన్కూరు రేపల్లె వాడ మధ్య నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ గోపాల్ పేట వద్ద లింక్ చేసి బ్యాకు వాటర్ వైరా రిజర్వాయర్ కు మరలించే ప్రతిపాదన అధికారులు చెబుతున్నారు అని అలాకాకుండా పాపకోల్లు రెవెన్యూ గుట్టుల దగ్గర నుంచి ఏన్కూరు మండలం రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా వైరా రిజర్వాయర్ కు నేరుగా సీతారామ ప్రాజెక్ట్ నీరు విడుదల చేసే అవకాశం ఉందని శంకుస్థాపన రోజు వైరా రిజర్వాయర్ అనుసంధానం సర్వే కి ఆదేశించారు అని రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా కొణిజర్ల మండలం, ఏన్కూరు మండలం లో కూడా సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించే అవకాశాలు ఉంటాయని అన్నారు, సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు వైరా రిజర్వాయర్ శాశ్వతంగా ఉపయోగపడే విధంగా నిర్మించాలి అని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి నర్సయ్య, పైడిపల్లి సాంబశివరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,తోట కృష్ణవేణి,చిత్తారు నాగరాజు, కామినేని రవి, దేశభక్తిని నరిసింహారావు, మచ్చా కృష్ణమూర్తి,వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం


**- రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి**
**-మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలి**
**- రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ మరియు జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య**





**తరంగాలు /భద్రాచలం**
భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మరియు రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ శ్రీ పోదెం వీరయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఎంపీ గా,కేంద్ర మంత్రి గా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి రోడ్ సౌకర్యం మరియు ఆస్పత్రిల నిర్మాణం,వంతెనలు,కొత్త గ్యాస్ కనెక్షన్లు, వెనుకబడిన ఈ ఏజెన్సీ ప్రాంతానికి అభివృద్ధి పథంలో నడిపించిన బలరాం నాయక్ ను మళ్ళీ ఒక్కసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్,సీనియర్ నాయకులు చింతిరియాల రవి,మండల పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి,సత్యనారాయణ చౌదరి,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి



**తరంగాలు/మహబూబాబాద్/**
రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలి అంటే మన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలి రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ మరియు జిల్లా డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య శనివారం భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండల పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మరియు రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ఎంపీ గా,కేంద్ర మంత్రి గా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి రోడ్ సౌకర్యం మరియు ఆస్పత్రిల నిర్మాణం,వంతెనలు,కొత్త గ్యాస్ కనెక్షన్లు, వెనుకబడిన ఈ ఏజెన్సీ ప్రాంతానికి అభివృద్ధి పథంలో నడిపించిన బలరాం నాయక్ ను మళ్ళీ ఒక్కసారి అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వీరయ్య, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ,పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ దుర్గ ప్రసాద్,సీనియర్ నాయకులు చింతిరియాల రవి,మండల పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి,సత్యనారాయణ చౌదరి,మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోదండరామ స్వామి విగ్రహం ప్రతిష్టాపన

**- గ్రామ ప్రజలందరికీ మహా అన్నదానం**



**తరంగాలు /సంగెం**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ పరిధి గాడేపల్లి గ్రామంలో కోదండ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట, దేవాలయం నిర్మాణంలో భాగంగా మూడో రోజు ఉదయం ఆరు గంటల నుండి వేద పండితులచే పూజా కార్యక్రమాలు ప్రారంభం చేయడం జరిగింది. ఉదయం 8.33 నిమిషాలకు వేద పండితుల వేదమంత్రాలు పూజలతో ఘనంగా శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది.

మధ్యాహ్నం రెండు గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు యువకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు భారీ ఎత్తున అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శ్రీ కోదండ రామస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ మూడు రోజుల పండుగను గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో స్వామివారి పూజలను ఆచరించారు. ప్రతి కుటుంబం నుండి కుటుంబ సభ్యులు యువకులు, మహిళలు, పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిపై మంచి భక్తి భావం చూపించడం జరిగింది. ఈ మూడు రోజుల పండుగలను విజయవంతం చేసినందుకు గ్రామ ఆలయ కమిటీ తరఫున గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు యువకులు వివిధ గ్రామాల నుండి భక్తులు ప్రత్యేకంగా మూడు శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మా గ్రామం కోసం గ్రామ ప్రజల కోసం వేద పండితులు మూడు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు పూజ కార్యక్రమాలు చేసినందుకు వేద పండితులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.






# కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

**-ఇండియా కూటమికి మంచి ఫలితాలు వస్తాయి**
**-కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం**



**తరంగాలు-న్యూఢిల్లీ,**
తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికలకంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.

# వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించిన.. డి ఎం ఓ..

**తరంగాలు/కేసముద్రం/**



శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి, వెంకట్ రెడ్డి అధ్యక్షతన మార్కెట్ కార్యాలయం నందు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మరియు మార్కెట్ వ్యాపారస్తులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులతో ఈ క్రింది సూచనలను తెలియజేశారు. రైతు సోదరులు మార్కెట్ యార్డుకు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టి మట్టి తాలు లేకుండా నాణ్యమైన సరుకు తీసుకొనివచ్చి ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర పొందాలని. రాత్రి 9.00 గంటల నుండి ఉదయం 8.00 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డులోకి సరుకులను అనుమతించ బడునని. అట్టి సరుకులకు మాత్రమే లాట్ ఐడి ఇవ్వబడుతుందని అన్నారు. తరువాత వచ్చిన సరుకులకు మరుసటి రోజు లాట్ ఐడి ఇవ్వబడుననీ.3 ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 8.00 వరకు ఏరా వైల్స్ లిస్ట్ తీసుకొని వ్యాపారస్తులు బీడ్ లో పాల్గొనవలసినదిగా సూచన చేశారు. కొనుగోలు చేసిన వివరాలు మరుసటి నెల పదో తారీకు లోపు నెలవారి కొనుగోళ్ల నివేదికలు సమర్పించాలని మార్కెట్ ఫీజు చెల్లించాలని అన్నారు. అలాగే మార్కెట్ యార్డు నందు రైతు సరుకులను క్షుణ్ణంగా పరిశీలించి న తరువాతే టెండర్ వేయవలెనని రైతు యందు చెల్లింపు చార్జీలు మార్కెట్ నిబంధనల ప్రకారమే మినహాయింపు చేయవలెనని మద్దతు ధర ఉన్న అటువంటి వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కంటే తక్కువ ధర టెండర్ వేయరాదని మరియు ఏదైనా వ్యాపారి తమ వ్యాపార ప్రదేశములలో నేరుగా కొనుగోలు జరిపినప్పటికీ మార్కెట్ యార్డు నందు ఎటువంటి నిబంధనలు అమలులో ఉన్నాయో అట్టి వాటిని అనుసరించాలని అన్నారు. రైతుల నుండి ఎటువంటి అదనపు చార్జీలు మినహాయింపు చేయకూడదని తెలిపారు. మార్కెట్ లైసెన్సు కలిగిన వ్యాపారస్తులు ప్రతిరోజు బిడ్డింగ్ లో పాల్గొనాలని సూచించారు. 5.హమాలి, దడవాయి మరియు చాటవాలిలు ప్రతిరోజు కాంటాలు త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరారు. అకాల వర్షాల వలన మార్కెట్ యార్డులలో ధాన్యం, మొక్కజొన్న, మిర్చి మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండ రైతులకు టార్పాలిన్లను ఇవ్వవలసిందిగా మార్కెట్ సిబ్బందిని ఆదేశించనైనది. ఇ సమావేశంలో కె, అమరలింగేశ్వర రావు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, ఎన్. రాజేంద్ర ప్రసాద్, గ్రేడ్ 3 కార్యదర్శి, సూపర్ వైజర్లు ఎండి. జాఫర్ అలీ, వి. వివేక్ సాయి, గ్రేడర్ బి. రాజా మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కమలం ఖాయం

**-అభయ్ పాటిల్**
**-కార్యకర్తలే దేవుళ్ళు,కాటిపల్లి**

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

దేశంలో మోడీ ప్రభంజనం బలంగా ఉందనీ,తెలంగాణలో గెలిచే 12 సీట్లలో ఖమ్మం కూడా ఉందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ అన్నారు. ఖమ్మం పట్టణ శివార్లలో జరిగిన పార్లమెంటు బూత్ సమ్మేళనానికి శనివారం అభయ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మంలో ఈ సారి కమల వికాసం ఖాయమన్న ఒక్క మాట చెప్పడానికే ఇక్కడకు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన రెండున్నర వేల మంది బూత్ కార్యకర్తల చప్పట్ల మధ్య ఆయన ప్రసంగించారు. అప్పటి ముఖ్యమంత్రి కే సీ ఆర్ ను, ఇప్పటి సీ ఎం రేవంత్ రెడ్డి ని కామారెడ్డిలో ఓడించిన కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ - హైదరాబాద్ లో మాధవీలత తో పాటు ఖమ్మంలో వినోద్ రావు కూడా బీజేపీ విజేతల జాబితాలో ఉంటారని చెప్పారు. బూత్ కార్యకర్తలు తమ కోసం తాము రాజకీయాలు చేయాలని, పార్టీకి సేవ చేస్తున్నట్లు భావించకుండా కష్టపడాలని హితవు పలికారు. ఇప్పుడు కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి అవకాశాలు వస్తాయని చెప్పారు. జనానికి ఎల్లప్పుడూ అండగా ఉంటే, ప్రజల మధ్యనే ఉంటే వారే ప్రేమతో ఆదరిస్తారని చెప్పారు. పార్టీ కార్యకర్తలు



పెట్టిన భిక్షే తన ఎం ఎల్ ఏ పదవని చెప్పారు.ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రసంగిస్తూ-ప్రతి కార్యకర్త మోడీ సైనికుడిగా గట్టిగా పనిచేసి ఆయన కోరుకున్న 400 సీట్లలో ఖమ్మాన్ని చేర్చాలని కోరారు. వచ్చే 30 రోజులు ప్రతి కార్యకర్త శ్రమించి తనను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమయిందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రైతుల ఉసురు ఆయనకు తగులుతుందని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు.ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వర రావు అధ్యక్షత వహించిన ఈ విస్తృత కార్యకర్తల సమావేశంలో మార్తినేని ధర్మారావు క్లస్టర్ ఇంచార్జ్, శ్రీకాంత్ పార్లమెంట్ ప్రభారీ,కొండపల్లి శ్రీధర్ రెడ్డి రాష్ట్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు, గల్లా సత్యనారాయణ భాజపా ఖమ్మం జిల్లా అధ్యక్షులు, శ్యాం రాథోడ్ కార్యదర్శి రంగా కిరణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ప్రసంగించారు. అసెంబ్లీ కన్వీనర్లు, మోర్చాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం శిబిరం

**-రక్త దానం చేయండి! ప్రాణదాతలు కాండీ**
**- మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**



తరంగాలు/ ఖమ్మం జిల్లా: వైరా మండలం:గన్నవరం : అంబేద్కర్ జయంతి సందర్భంగా వైరా మండలం గన్నవరం గ్రామంలో నేడు ఏప్రిల్ 14వ తేదీ ఆదివారం తలసేమియా పిల్లల సహాయం కోరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు జరుగుతుంది. ఖమ్మం జిల్లాలో మొత్తం 280 పైగా తలసేమియా చిన్నారులు ఉన్నారు. తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించవలసి ఉంటుంది. ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో రక్తం దొరకక చిన్నారులు చాలా యిబ్బంది పడుతున్నారు. రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారు. రక్త దాతలు రక్త దానం చేయ్యండి. ఇతరుల ద్వారా రక్తదానం చేపించి తలసేమియా బాధిత పిల్లలకు సహకారాన్ని అందించండి. మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుంది. ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడండి.మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అన్నారు.

## రాష్ట్ర ప్రజలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు.

**-అంబేద్కర్ యువజన సంఘం టి ఎస్ ఎస్ ఏ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం.**



తరంగాలు //హైదరాబాద్ సిటీ // ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత 133వ జయంతి సందర్భంగా ప్రజలకు విద్యార్థిణి,విద్యార్థుల కు శుభాకాంక్షలు. భారత రాజ్యాంగ న్ని వంద శాతం అమలు చేయాలి అంబేద్కర్ ఆలోచన వీధనాన్ని కొనసాగాలని పాలకులు బడుగుల పట్ల అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారం వారికీ నాయ్యం చేసే విధంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సత్యం తెలిపారు.

## ఘనంగా జరిగిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రెండవ యానివర్సరీ డే

**-ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

శనివారం ఎస్ ఆర్ బిజిఎన్ ఆర్ కాలేజ్ గ్రౌండ్లో కరస్పాండెంట్ రవీంద్రర్ రెడ్డి,సతీమణి వనిత ఆద్వర్యంలో గ్రాండ్ గా నిర్వహించారు.ఈకార్యక్రమానికి తెలంగాణా వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మాట్లాడుతూ.. రెండు సంవత్సరాల్లోనే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్థాపన మొదటి సంవత్సరంలో 500 చిల్లర స్ట్రెంత్ తో రెండవ సంవత్సరంలో 600 స్ట్రెంత్ తో ఒక మంచి స్కూల్ గా అవార్డు తీసుకురావడానికి వారు పడిన కష్టం, కృషి, శ్రద్ధ, అనుకోని రీతిలో కనపడతా ఉందని, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కి ఒక చరిత్ర, సంప్రదాయం, ఉందని ఆ స్కూల్లో చదవటం అంటేనే గతంలో నాకు అవకాశం రాకపోయినా ఇప్పుడు చదువుకునే పిల్లలకు మంచి అవకాశం ఇస్తూ మంచి భవిష్యత్తును ఇస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చాలా రాష్ట్రాల్లో స్థాపించే స్థితికి మీరు ఎదిగారు. రవీందర్ రెడ్డి వారి కృషి ఎంతో గొప్పదని, ఈ స్కూల్లో ఉన్న పిల్లలందరూ కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఈరోజు ఆశిస్తూ దీవిస్తూ, అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులు ఆశ మేరకు ఆకాంక్ష మేరకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మా పిల్లలు చదివితే గొప్ప ప్రయోజకులుగా అవుతారని వారు ఈ స్కూలు మీద ఉంచిన నమ్మకాన్ని ఇప్పటికే నిలబెట్టుకున్నారు. ఇకనుంచి కూడా నిలబెట్టుకోవాలని, స్కూల్లో చేర్పించిన పిల్లలందరికీ తల్లిదండ్రులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూన్నానన్నారు. అనంతరం మంచి కల్చరర్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఈ కల్చరల్ ప్రోగ్రామ్లో అందరినీ ఆకట్టుకున్నది ఆదిపురుష్ రాముడు యొక్క గొప్పతనాన్ని తెలియజేసి అబ్బురపరిచే మంచి స్కిట్ తల్లిదండ్రులకు పిల్లలు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, అలాగే టీచర్స్, స్కూల్ పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, వారితోపాటు, జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పువ్వల దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావేద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం బట్టిని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు

**- నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కు ఛైర్మన్ ను నియమించాలి..**
**- దేవాలయ కళ్యాణ కట్టల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి..**

తరంగాలు -సుల్తాన్ బజార్



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ) అధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యక్షులు కొలిపాక సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిసి వినతి పత్రం అందించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని కోరమన్నారు. ఛైర్మన్ ను, పాలక మండలి ఏర్పాటు చేయాలని చెప్పమన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎంఎల్సీ తో పాటు రాష్ట ప్రభుత్వ కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరమన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులు, మహిళలను నాలుగో తరగతి ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని కోరమన్నారు. వేములవాడ, గద్వాల, కొండగట్టు, బాసర, ధర్మపురి, కాలేశ్వరం, బాసర, మేడారం సమ్మక్క సారలమ్మ, కొత్తగట్టు తదితర దేవాలయాల్లో ఉన్న కళ్యాణ కట్టల్లో నాయి బ్రాహ్మణ పోస్టులను భర్తీ చేయాలని కోరమన్నారు. ఆయా దేవాలయాల్లో ధర్మకర్తల మండలి లో సభ్యులుగా నాయి బ్రాహ్మణులు కూడా అవకాశం కల్పించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ.సర్పంచ్ పదవుల్లో పోటీ చేసేందుకు నాయీబ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. జిల్లాలలో మార్కెట్ చైర్మన్ పదవులతో పాటు రాష్ట్రంలో కార్పొరేషన్ చైర్మన్ పదవులతో పాటు రాష్ట స్థాయి డైరెక్టర్ లు గా అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారు శ్రీహరి వేములవాడ వెంకటస్వామి వేణు గోపాల్ విజేందర్ శ్యామ్, కిరణ్, మల్లికార్జున్, రాఘవ, వాసు, నగేష్, రవి, కిరణ్, వెంకట్రావ్, శ్రీనివాసరావు, సందీప్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని సంక్షోభం నుండి రక్షించుకుందాం

**-వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల చట్టబద్ధత సాధించుకోవాలి**
**-ఏప్రిల్ 26న రైతు సంఘం సదస్సు ను జయప్రదం చేయండి**
**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శనివారం తెలంగాణ రైతు సంఘం గీసుకొండ మండల కమిటీ సమావేశం కొనాయిమాకులలో మండల అధ్యక్షుడు మోగిడే పీరయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఈనెల 26న జరిగే జిల్లా సదస్సు ప్రచార కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ప్రకటించిన గిట్టుబాటు ధరలు ఏ మాత్రం రైతాంగాన్ని ఆదుకునే విధంగా లేవని అన్నారు. రైతాంగము ప్రభుత్వ విధానాలను ప్రతిఘటిస్తూ గిట్టుబాటు ధర చట్టం కోసం చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అణచివేయడం సరైనది కాదని అన్నారు వ్యవసాయానికి నష్టం చేకూర్చే విద్యుత్ సవరణ బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కౌలు రైతులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారిని ప్రభుత్వం గుర్తించకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వము కౌలు రైతులకు



ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు రైతు భరోసా పంట రుణాల సౌకర్యం కల్పించాలని కోరారు. కల్తీ విత్తనాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని కల్తీ విత్తనాలను నివారించడం కోసం విత్తన చట్టాన్ని వెంటనే తీసుకురావాలని సరసమైన ధరలకు విత్తనాలు రైతాంగానికి అందించాలని డిమాండ్ చేసినారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ ఈనెల 26న వరంగల్ నగరంలోని అబ్బనుకుంట రైతు సంఘ భవనంలోని నిర్వహించే జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా జడ్జిస్ బి చంద్రకుమార్ హైకోర్టు విశ్రాంతి నాయమూర్తి, ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, ప్రొఫెసర్ యాదగిరి చార్యులు ఈ సదస్కు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతారని చెప్పారు.ఈ సందర్భంగా రైతులు రైతు కూలీలు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తిప్పారపు రాజు మండల కమిటీ సభ్యులు లాడే సమ్మారావు శంకర్రావు బరపటి రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

(మొదటి తరువాయి)

పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయని ఆయన ప్రజలను హెచ్చరించారు. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు అని అన్నారు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాకర్టీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.



## దళితబంధు ఇవ్వకుంటే సచివాలయం ముందు ధర్నా

-లబ్దిదారులతో కలసి తానే ఆందోళనకు దిగుతా
-ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్‌ను నిలదీయాలి
-మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ..మోసం చేస్తారు జాగ్రత్త
-ప్రజల పక్షాన పోరాడాలంటే బిఆర్ఎస్ గెలవాలి
-చేవెళ్ల ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ పిలుపు

మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తాము ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన దళిత బంధును ఇవ్వకుంటే లబ్దిదారులను తీసుకొచ్చి, సెక్రటేరియట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్ష చేపడతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఆ నిధులు విడుదల చేపిస్తా అన్నారు. చేవెళ్లలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో పాల్గొన్న కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ఐక్యరాజ్యసమితి కొనియాడిందన్నారు. ఇతర రాష్ట్రాలు సైతం తాము తీసుకొచ్చిన పథకాలను వారి రాష్ట్రాల్లో అమలు చేయాలని, ఇక్కడికి వచ్చి పరిశీలించి అభినందించాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు 12 లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, ఒక్కరికి కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పుడు కనీసం 10 లక్షలు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల్ని మోసం చేసిందంటూ కేసీఆర్ మండిపడ్డారు. వారికి దళితబంధు నగదు ఇవ్వకపోతే లబ్దిదారులను తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహం దగ్గర దీక్షకు దిగుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ హెచ్చరించారు. ఉచిత కరెంట్, రైతు బంధు ఇవ్వకున్నా, రైతులకు బోనస్ ఇవ్వకున్నా మాకే ఓటేస్తారు అని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఓటు వేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. లేకపోతే ఏం చేయకున్నా మమ్మల్ని ఎవరు ఏం అనరు అనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీకి వస్తుంది. తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త. ప్రభుత్వం మీకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే బలమైన ప్రతిపక్షం ఉండాలి, అందుకే మీరు ఓటు వేసే ముందు ఆలోచించండి, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. అందుకు బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. బీసీలకు దమ్ముంటే, బీసీలకు పౌరుషం ఉంటే కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించండని కాంగ్రెస్ నేత అన్నారు. అందుకే ఇక్కడున్న బలహీనవర్గాల మేధావులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు కాసానిని గెలిపించాలని కేసీఆర్ కోరారు. గెలుపు, బీసీల అభివృద్ధికి మలుపు కాబట్టి కాసానిని గెలిపించి చూపించాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం.. తెలంగాణ ప్రయోజనాల కోసం అని, ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం పోరాటాలు తమకు కొత్త కాదన్నారు. తాను బతికి ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజల కోసం పోరాడతామన్నారు. 10 ఏళ్లు అధికారం ఇస్తే అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నాం, కానీ నేడు అన్నీ నా కళ్ల ముందే పోతుంటే చూడలేక చాలా బాధ కలుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమంలో మీ దీవెనతో విజృంభించి తెలంగాణ సాధించినం, అవసరమైతే మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాసానిని గెలిపిస్తే ఎంపీగా చేవెళ్ల ప్రజల పక్షాన పోరాడి నిధులు తెస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## తులం బంగారం ఏడ పోయింది

-ఇస్తామన్న హామీని ఎందుకు అమలు చేయరు
-ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ పట్ల అంకుశం కావాలి
-పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలి
-చేవెళ్ల వేదికగా కెసిఆర్ పిలుపు



కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. కుల, మతాల ప్రసక్తి లేకుండా కల్యాణలక్ష్మి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ ఏం హామీ ఇచ్చింది. కేసీఆర్ రూ.లక్షనే ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారు. యాడికి పోయింది తులం బంగారం. మొన్న సిరిసిల్లలోనే అడిగినా. తులం బంగారం కొందామంటే మార్కెట్‌లో దొరుకతలేదా? ఈ ప్రభుత్వానికి. ఇది ప్రజలను మోసం చేయడం కాదా? అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గురుకులాల పెడితే ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వేలాది దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు ఓవర్సీస్ సాల్కర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందకోట్లు రూపాయలు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్తులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే రకాన్ని వందకు వందశాతం రద్దు చేశాం. ఈ విధంగా బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తదా ? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏందీ? దయచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా. మీరందరూ గమనించాలి' అన్నారు. ఒక మాట నాకు అర్థమవుతలేదు. 11 సంవత్సరాల కిందట చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటిన్నర సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లళ్లకు, పరిశ్రమలకు, ఐటీరంగానికి అందరికీ 24గంటల కరెంటు సరఫరా తొమ్మిది సంవత్సరాల పాటు ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోంగనే కరెంటు ఎందుకు మాయమైంది ? దీనికి కారణం ఏందీ? ఇది ప్రభుత్వ అసమర్థత కాదా? వీళ్లే మనకు ఇప్పుడు సమాధానం చెప్పాలని నేను కోరుతున్నా. వీళ్లు కొత్తగా చేసే అవసరం ఏం లేదు. గత ప్రభుత్వం ఎట్ల నడిపిందో అట్ల నడిపిస్తే సరిపోయే పరిస్థితి. దాన్ని కూడా సరిగా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇవాళ ఉంది. అది కూడా మీరు ఆలోచన చేయాలని అన్నారు. మిషన్ భగీరథ అద్భుత పథకం. ఐక్యరాజ్య సమితి కూడా మనన్ననలు అందించిన పథకం. 10-11 రాష్ట్రాలు మేం కూడా చేసుకుంటామని ఇక్కడికి వచ్చిచూసి అభినందించిన పథకం. ఇవాళ మంచినీళ్లకు ఎందుకు కొరత వస్తుంది? ట్యాంకర్లు ఎందుకు వస్తున్నయ్ ? బోర్లు వేసే పరిస్థితి ఎందుకు వస్తుంది ? ఇది ఎవరి తెలివితక్కువ తనం దయచేసి ఆలోచన చేయాలి. కొత్తవి రాకపోయినా ఉన్నవి ఊడగొడుతున్నరు. అవన్నీ మీరు చూస్తున్నరు. కరెంటుకు ఏం రోగం వచ్చింది? మంచినీళ్లు ఎందుకు ఇవ్వలేకపోతున్నరు ? ఇది ఏం లోపం ? మరి ఎట్ల సరికావాలా? ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఓ నిర్ణయం తీసుకోవాలి. తెలంగాణ ప్రజల చేతుల్లో మంచి పద్ధతి, అభివృద్ధికిపోయిన రైతుల చేతులలో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ప్రజలకు ఎందుకు రావాలి ? ఇవాళ ప్రజలకు ఏం కావాలి. ప్రజల చేతుల్లో ఓ అంకుశం కావాలి. ఒక హంటర్ కావాలి. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం మెడలు వంచి ఇవన్నీ చేయించేటటువంటి ఒక అంకుశం కావాలని కేసీఆర్ అన్నారు.

# మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి

-ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం
-98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్
-నేతన్నలకు పంగనామం పెట్టిన ఘనుడు బాబు
-చేనేత చెల్లెమ్మ లావణ్యకు మంగళగిరి టిక్కెట్ ఇచ్చా
-చేనేత కార్మికులతో ముఖాముఖిలో జగన్

తరంగాలు-మంగళగి

ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని వైకాపా అధినేత, సిఎం జగన్ పిలుపునిచ్చారు. 98శాతం హామీలు విస్మరించడం చంద్రబాబు ట్రాక్ రికార్డ్ అని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు. జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇంటి స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబుని నిలదీయాలన్నారు. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇల్లయినా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. అందుకు భిన్నంగా తాను నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనదన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ది జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. . నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ది జరిగిందన్నారు. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదన్నారు.



దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది. 50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చె÷-లలెమ్మెకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ది జరిగింది. నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదని తెలిపారు. రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు. గత చంద్రబాబు పాలనను మీరు చూశారు. 58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడు. 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నాను. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదన్నారు. చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడు. 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోండి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం. గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారు. 2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వచ్చారని విమర్శించారు. మంగళగిరిలో చేనేతలు ఎక్కువ.. అందుకే ఆర్కేతో మాట్లాడి చేనేత కుటుంబానికి చెందిన నా చెల్లెమ్మ మురుగుడు లావణ్యకి టికెట్ ఇచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వైపు చంద్రబాబు ఆయన కొడుకు ఏం చేస్తున్నారు. బీసీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వాళ్లే నిలబడి కోట్లకి కోట్లు డబ్బు ఖర్చు చేస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. కుప్పంలోనూ బీసీలు ఎక్కువగా ఉన్నా అక్కడ కూడా ఇదే పరిస్థితి. తేడా గమనించమని కోరుతున్నానని సీఎం జగన్ తెలిపారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వస్తున్నారని సీఎం జగన్ వివరించారు.

## సమితి కార్యవర్గ సభ్యులసమావేశం నిర్వహించిన

-ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి




తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

శనివారం హనుమకొండ బాలసముద్రం సి.పి.ఐ. కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఏఐటియుసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐక రాజా గౌడ్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా సి.పి.ఐ. కార్యదర్శి కర్ర బిక్షపతి హాజరై ప్రసంగించారు. ఈ సమావేశము లో ప్రతి ఒక్క కౌన్సిల్ సభ్యులు వారి వారి జిల్లా,మండలాల వారీగా చేయవలసిన పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి,అశోక్,సదానందం,దుర్గ ప్రసాద్,గుంటీ రాజేందర్,దీన, సెకండ్ ఏ.ఎన్.ఎం. వనజ, సత్యవేద,స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని ఓదార్చిన అరుణ

తరంగాలు-ఆత్మకూర్



మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజల కష్టసుఖాల్లో నేను తోడుంటానని మాటలు చెప్పడమే కాదు.. కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. తాజాగా పార్లమెంట్ పరిధిలోని ఆత్మకూరు మండలం బాలకిష్టాపూర్ కు చెందిన పార్టీ కార్యకర్త కుమ్మరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న అరుణ.. కొత్తకోట ఎన్నికల ప్రచారం ముగించుకుని బాలకిష్టాపూర్ లోని పార్టీ కార్యకర్త మృతుడు రాజు ఇంటికి వెళ్లి వారి కుటంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు.




# భజే వాయు వేగం'

## మోషన్ పోస్టర్ విడుదల

గతేడాది 'బెదురులంక' సినిమాతో ప్రేక్షకులను అలరించాడు టాలీవుడ్ నటుడు కార్తికేయ. ఈ సినిమా కమర్షియల్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా అనంతరం కార్తికేయ యూవీ క్రియేషన్స్‌లో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'భజే వాయు వేగం' అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాకు ప్రశాంత్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్.స్పీడుగా దూసుకుపోయే కారు, డిక్కీలో డబ్బుల మూటలతో ఫుల్ యాక్షన్ ప్యాక్‌డ్‌గా సాగింది. ఇక ఈ సినిమాలో కార్తికేయ సరసన ఐశ్వర్య మీనన్ కథానాయికగా నటిస్తోంది. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్ కూడా పూర్తయ్యింది. త్వరలోనే విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

# అపజయాల గురించి ఆలోచించను: రష్మిక



వరుస విజయాలు అందుకుంటూ జోష్ మీద ఉన్నారు రష్మిక ఇటీవల 'యానిమల్'లో తన నటనతో మెప్పించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను విజయాలను పెద్దగా పట్టించుకోనన్నారు. దానికి గల కారణాన్ని వివరించారు. నాకంటే అందమైన, తెలివైన అమ్మాయిలు చాలామంది ఉన్నారు. వాళ్లు నటనలోనూ ప్రతిభావంతులే. మనల్ని మనం నిరూపించుకునే అవకాశం కొద్దిమందికే వస్తుంది. నాకు అలాంటి అవకాశాలు వచ్చాయి కాబట్టే ఈ స్థానంలో ఉన్నాను. నన్ను గుర్తించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞతలు చెప్పాలి. కెరీర్‌లో సాధించిన జయాపజయాలను పట్టించుకోకూడదు. ఏ రంగంలోనైనా అవి సాధారణం. ఇటీవలే ఈవిషయాన్ని తెలుసుకున్నాను. మనం చేసే ప్రతీ పనిని ప్రేక్షకులు గమనిస్తారు. ప్రశంసలు, విమర్శలు ఎదురవుతాయి. వాటి గురించి ఆలోచిస్తే మానసికంగా కుంగిపోతాం. జీవితంలో ముందుకుసాగలేం. అందుకే వాటిని పట్టించుకోను అని చెప్పారు. ప్రస్తుతం రష్మిక తెలుగు, హిందీల్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ తెరకెక్కిస్తున్న 'పుష్ప2'లో నటిస్తున్నారు. అందులో శ్రీవల్లిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'పుష్ప' బాక్సాఫీసు వద్ద అత్యధిక వసూళ్లు రాబట్టడం, అందులోని నటనకుగాను అల్లు అర్జున్‌కు జాతీయఅవార్డు రావడం, దేవిశ్రీ ప్రసాద్‌కు ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కడంతో ఈ సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. ఇటీవల విడుదల చేసిన రష్మిక లుక్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది.



# వారికి థాంక్స్ చెప్పాలి!

కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న ఎన్నో తిరస్కారాలు తనలో పట్టుదలను పెంచాయని, వాటన్నింటినీ ఛాలెంజ్‌గా తీసుకొని పనిచేయడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ భామ ఇండస్ట్రీలో తన తొలినాటి రోజుల్ని గుర్తుచేసుకుంది. 'ఆడిషన్స్‌కు వెళ్లిన చాలా సందర్భాల్లో నేను నటనకు పనికిరానని చెప్పేవారు. ఆ మాటలు నాలో పట్టుదలను పెంచాయి. ఎలాగైనా సరే సినీ రంగంలో రాణించాలనుకున్నా. ప్రతి రోజు కొత్త విషయాలను తెలుసుకుంటూ నా నటనను మెరుగుపరచుకున్నా. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఈ స్థాయికి వచ్చాను. నన్ను తిరస్కరించిన వారికి కృతజ్ఞతలు చెప్పాలి. వారి వల్లే మరింత పట్టుదలతో కెరీర్‌ను తీర్చిదిద్దుకున్నా' అని మృణాల్ ఠాకూర్ చెప్పింది. పాత్రలో పరకాయ ప్రవేశం చేసినప్పుడు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటామని, 'సీతారామం' చిత్రంలో సీతామహాలక్ష్మి పాత్రను ప్రాణం పెట్టి చేశానని, అందుకే ఆ క్యారెక్టర్ ఇప్పటికీ గుర్తుండిపోయిందని ఈ భామ చెప్పుకొచ్చింది.



# తొలిసారి ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా

తెలుగులో తొలిసారి ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశా. లీడ్‌రోల్ చేశాను కనుక కథ నాకు తెలుసు. కథలోని ఆసక్తికర సన్నివేశాలను, మలుపులను లైట్‌గా టచ్ చేస్తూ ట్రైలర్ రూపొందించారు. ట్రైలర్ నాకు నచ్చింది. నిర్మాతగా తొలి ప్రాజెక్ట్ ఫిమేల్ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ ఎంచుకొని, బడ్జెట్ ఎక్కువ అవుతున్నా ఏ మాత్రం రాజీపడకుండా, వేరే ఆలోచన చేయకుండా పాషన్‌తో సినిమాను నిర్మించిన మహేంద్రనాథ్ కూడ్లగారికి నా ధన్యవాదాలు. నిజంగా ఇది వండర్‌ఫుల్ స్క్రిప్ట్. తన బిడ్డను కాపాడుకోడానికి తల్లి ఏం చేసిందనేది ఈ సినిమా కథ. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను జనం ఆదరిస్తున్నారు. నా గత చిత్రం 'హను-మాన్' మాదిరిగానే ఈ సినిమాను కూడా ఆడియన్స్ ఆదరిస్తారని, నిర్మాతకు ఈ సినిమా మంచి లాభాలు తీసుకురావాలని ఆశిస్తున్నాను' అని వరలక్ష్మీ శరత్‌కుమార్ అన్నారు. ఆమె ప్రధానపాత్ర పోషించిన చిత్రం 'శబరి'. అనిల్ కట్జ్ దర్శకుడు. మహేంద్రన్ కూండ్ల నిర్మాత. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ని శుక్రవారం ఐదు భాషల్లో విడుదల చేశారు. హీరో వరుణ్‌సందేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ట్రైలర్‌ను లాంచ్ చేసి, చిత్రయూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. నిర్మాత శ్రేయస్సు గురించి ఆలోచించే గొప్ప సంస్కారమున్న నటి వరలక్ష్మీశరత్‌కుమార్ అని, ఆమె నటనే ఈ సినిమాకు ప్రధాన బలమని నిర్మాత చెప్పారు. ఇంకా అమరదీప్, నటుడు ప్రభు కూడా మాట్లాడారు.



# అమ్మకోసం ఆలయం కట్టిన దళపతి విజయ్

తమిళ అగ్ర హీరో విజయ్ వాళ్ల అమ్మకోసం ఆలయం కట్టారు. ఈ విషయం తమిళనాడు మీడియాలో బాగా వైరల్ అయ్యింది. దీనిపై విజయ్ తల్లి శోభ తాజాగా స్పందించారు. 'అవును.. నా కొడుకు విజయ్ నాకోసం గుడికట్టాడు. నేను సాయి భక్తురాలిని. నాకెప్పట్నుంచో సాయిబాబా గుడి కట్టాలనే కోరిక ఉండేది. వాడితో చాలాసార్లు ఆ విషయం చెప్పాను కూడా. నా కోరికను అర్థం చేసుకుని ఇన్నాళ్లకు నాకోసం సాయిబాబా ఆలయం కట్టాడు. నా కొడుకు నాకోసం కట్టిన ఈ సాయి ఆలయానికి వచ్చి బాబాను దర్శించుకుంటే నాకేదో తెలియని ఆనందం.. మనశ్శాంతి. ఈ దేవాలయంలో నిత్యాన్నదానం జరిపించాలని ఆలయ కమిటీ నిశ్చయించింది. దానికి కూడా తగిన సహకారం అందిస్తాం' అని తెలిపారు విజయ్ తల్లి శోభ. తల్లి కోరిక మేరకు విజయ్ ఆలయం కట్టడంపై పలువురు హర్షం వెలిబుచ్చుతున్నారు.

# మనోజ్ దంపతులకు పాప

టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్‌అభిమానులకు శుభవార్త. మంచు మనోజ్ దంపతులు తల్లిదండ్రులయ్యారు. శనివారం ఉదయం మంచు మౌనిక పండంటి పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని మంచు లక్ష్మి సోషల్ మీడియాలో రాసుకోస్తూ.. మా ఇంట్లోకి చిన్న దేవత వచ్చింది. మనోజ్ -మౌనిక దంపతులు పాపకి జన్మనిచ్చారు. అన్నగా ధైరవ్ సంతోషంగా ఉన్నాడు. అప్పుడే తనకి ఎంఎం పులి అనే నిక్ నేమ్ కూడా పెట్టాము. శివుడి ఆశీస్సులు ఈ ఫ్యామిలీపై ఉండాలని కోరుకుంటున్నాను అని మంచు లక్ష్మి రాసుకోచ్చింది.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**